అర్హులందరికీ పింఛన్లు

● జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



చీమకుర్తిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లు అందిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో రూరల్ పరిధిలోని గ్రామాల పింఛన్ల లబ్ధిదారులకు గురువారం వారి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం అందిస్తున్న పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు వారి కుటుంబాలలో గౌరవం పెరిగిందని బూచేపల్లి వెంకాయమ్మ, టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీఈవో వందర్‌ర్యాన్, పలు గ్రామాల నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పింఛన్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు మండలంలో...

సంతనూతలపాడు మండలం చిలకపాడులో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు చేతుల మీదుగా వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బీ విజయ, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ ఆధ్వర్యంలో గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. బొల్లినేని కృష్ణయ్య, వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు. మద్దులూరు గ్రామంలో స్థానిక సర్పంచ్ బీ శైలజా అమర్‌నాథ్ ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యం నింపడానికే పింఛన్లు...

ఈతముక్కల (కొత్తపట్నం): నిరుపేదల్లో ఆత్మస్థైర్యం నింపడానికే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి అన్నారు. పింఛన్ల పంపిణీ వారోత్సవాల్లో భాగంగా గురువారం ఈతముక్కల, ఆలూరు, గాదెపాలెం పంచాయతీల్లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అత్యధికంగా ఈతముక్కల గ్రామంలో లబ్ధిదారులు పింఛన్లు అందుకుంటున్నారని తెలిపారు. రెండు సచివాలయాల పరిధిలో 42 మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈతముక్కలలో ఎక్కువగా చేనేత కార్మికులు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు ఇప్పించే చర్యలు తీసుకున్నామని అన్నారు. గ్రామంలో రూ.4 కోట్లతో విద్యుత్ ఆధునికీకరణ పనులు చేసి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం జరిగిందన్నారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేయడానికి ఇప్పటికే మండలంలో నాలుగు పంచాయతీల్లో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. రెండు నెలలకు పనులు పూర్తి చేస్తామన్నారు. నాడు–నేడు ద్వారా హైస్కూల్‌కు మొదటి ఫేజ్ కింద రూ.60 లక్షలు, రెండో ఫేజ్‌లో అదనపు గదులకు కోటి రూపాయల వరకూ కేటాయించగా, పనులు జరుగుతున్నాయన్నారు. శాస్త్రీయ పద్ధతిలో విద్యనభ్యసించడానికి 8వ తరగతి చదివే ప్రతి విద్యార్థికి రూ.32 వేల విలువ చేసే ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. అనంతరం నూతనంగా 42 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.సుజాత, ఈవోఆర్డీ ఏ బాలచెన్నయ్య, ఎంపీటీసీ సభ్యురాలు బందారు రుక్మిణమ్మ, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, నితిన్, అర్జున్‌రావు, బాజీ, కసుకుర్తి శ్రీను, నజీర్, రాంబాబు, ఆలూరు సర్పంచ్ పూనూరి మాధవి, శైలేష్, గాదెపాలెం సర్పంచ్ గాదె సుబ్బారెడ్డి, ఉపసర్పంచ్ ములకా రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంతనూతలపాడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్



ఈతముక్కలలో నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న రవీంద్రరెడ్డి

క్లుప్తంగా

సమస్త వేద సారాంశం.. తిరుప్పావై



ప్రవచిస్తున్న సీతారామమూర్తి

ఒంగోలు: సమస్త వేద సారాంశం తిరుప్పావై అని ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు నెమ్మాని సీతారామమూర్తి అన్నారు. స్థానిక సంతపేట సాయిబాబా మందిరంలోని వెంకటేశ్వర స్వామి సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన తిరుప్పావై మహోత్సవాలలో ఆయన ప్రవచించారు. 21వ పాశురం గురించి వివరించారు. వేదాలు, ఉపనిషత్తులు, ఆగమములు, ప్రతిపాదించిన పరమాత్మ స్వరూపాన్ని కేవలం 30 పాటల ద్వారా గోదాదేవి మానవాళికి ప్రసాదించిందన్నారు. మనసును అంతర్ముఖం చేసి భగవంతుడిని శరణాగతి చేయడమే తిరుప్పావై ప్రధాన ఉద్దేశమన్నారు. ఆచార్య స్వరూపమైన నందగోపుని విశేషాలు వివరించారు. శ్రీవిల్లిపుత్తూరు, శ్రీరంగం, తిరుమల, తిరునారాయణపురం క్షేత్రాలలోని పెరుమాళ్ల దివ్య వైభవాన్ని వివరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అళహరి చెంచలరావు, భక్త బృందం ప్రతినిధి కుమారి, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

చీమకుర్తి: ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చీమకుర్తి ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను గురువారం ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజనోత్సవాలు, సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు ఆకాష్, బ్రహ్మయ్య తెలిపారు. డాక్టర్ బీ జవహర్ ఈ పోటీలను ప్రారంభించారు. సంతనూతలపాడు–చీమకుర్తి రెడ్‌బుల్స్ టీమ్‌ల మధ్య, మర్రిచెట్లపాలెం–రాజస్థాన్ రాయల్స్ టీమ్‌ల మధ్య క్రికెట్ పోటీలు జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు.

చేనేతలకు అండగా జగన్ ప్రభుత్వం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బాలినేని, పద్మశాలి సంఘ నాయకులు

● ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు టౌన్: చేనేతల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. పద్మశాలి సంఘం ముద్రించిన 2023 క్యాలెండర్‌ను గురువారం ఒంగోలులో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచిందన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి ఏడాదికి రూ.24 వేలు అందిస్తోందని, చేనేతల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని చెప్పారు. త్వరలో చేనేత కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయనుందని చెప్పారు. జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గోలి తిరుపతిరావు, తాడికొండ విజయకాంత్, జి.లక్ష్మీనారాయణ, గుర్రం నాగేశ్వరరావు, చింతకింది అశోక్, బండారు వెంకటాద్రి, కోటా రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభం



పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు

చీమకుర్తి: మండలంలోని ఏలూరివారిపాలెంలో మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. స్థానిక పశువైద్యుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 56 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసి గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. 135 పశువులు, దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. గ్రామాల్లో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇలాంటి ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఏలూరి సుబ్బారావు, సూడిదేల విజయభాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు Sri David Willams S/o J. Chandrasekhara Williams ఒంగోలు అనువారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది.

నా క్లయింటు 300 SQ Yads of site మరియు అందులోని Structures in TS No 701 లాయర్‌పేట ఒంగోలు Gurram దయాకర్ వగైరల నుండి Reg Sale deed DNO 7069/2021 SRO ఒంగోలు ద్వారా కొనుగోలు చేసినారు, సదరు ఆస్తిని G. దయాకర్ వగైరాలు S. లలిత అను ఆమె నుండి Reg విక్రయపత్రం DNo 14577/2010 ద్వారా కొనుగోలు చేసినారు, సదరు S. లలిత పై ఆస్తిని పుచ్చకాయల అనంతరామయ్య వారసులైన 1. శివకేశవరావు (2) పవన్ కుమార్ (3) కళ్యాణచక్రవర్తి (4) నాగసాయినిధి (5) V భవానీదేవి అనువారల నుండి Reg విక్రయ పత్రం తేది 28.12.1995 (DNo 6422/1995) ద్వారా కొనుగోలు చేసియుంది. పై విధముగా సదరు పై ఆస్తి నా క్లయింట్లు స్వాధీన అనుభవములో ఉండి నిర్వివాదముగా అనుభవించుచున్నారు అని యావన్మందికి తెలియజేయడమైనది.

ఒంగోలు
తేది: 04.01.2023

R.V.S భరద్వాజ
లాయర్, ఒంగోలు
9493781705

టీడీపీ సభల్లో జనం మరణించడం బాధాకరం



మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

ఒంగోలు టౌన్: కందుకూరు, గుంటూరు టీడీపీ సభల్లో జరిగిన తొక్కిసలాటల్లో జనం మరణించడం బాధాకరమని, దీనికి టీడీపీ బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని వామపక్షాల ఐక్య సంఘటన నాయకులు అన్నారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో వామపక్షాల ఐక్య సంఘటన ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సభా నిర్వహణ విషయంలో తగిన జాగ్రతలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలని కోరారు. సభలు, సమావేశాలు నిర్వహించుకునే విషయంలో పూర్తి అధికారాలను పోలీసులకు అప్పగించడం సరైన చర్య కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజా హక్కులకు భంగం కలిగించే జీవోను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 7న మల్లయ్యలింగం భవన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జీవో ప్రతులను దహనం చేయనున్నట్లు తెలిపారు.

సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె.నారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డీ హనీఫ్, వివిధ వామపక్ష పార్టీల నాయకులు లలితకుమారి, సాగర్, ఎంఎస్ సాయి, వెంకట్రావు, పీవీఆర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జట్లకు ఎంపికైన పెదకొత్తపల్లి విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం వసంతకుమారి, పీడీ, ఉపాధ్యాయులు

మద్దిపాడు: మండలంలోని పెదకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నెట్‌బాల్ పోటీల్లో సత్తా చాటి జిల్లా జట్లకు ఎంపికయ్యారు. గత నెల 29వ తేదీ ఒంగోలు సమీపంలోని సాయిబాబా సెంట్రల్ స్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా జట్ల ఎంపిక ట్రయల్స్‌లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన వి.కిషోర్‌బాబు, ఎస్‌కే రషీద్‌బాబు, వి.సుమ, ఎం.చరణ్య, పి.శ్రీవరలక్ష్మి అండర్–17 విభాగానికి ఎంపికవగా, అండర్ –14 విభాగానికి కె.యశ్వంత్, ఎస్.జ్యోతిర్మయి, ఎస్.ప్రైజీ ఎంపికైనట్లు పాఠశాల పీడీ భైరపునేని రాజ్యలక్ష్మి తెలిపారు. వీరందరూ ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకూ నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీని పాఠశాల హెచ్‌ఎం వసంతకుమారి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

చీమకుర్తి: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బండ్లమూడి, ఆర్.ఎల్.పురం జిల్లా పరిషత్ హైస్కూళ్లలో పదో తరగతి చదువుతున్న 115 మంది విద్యార్థులకు యూటీఎఫ్‌కు చెందిన స్టడీ మెటీరియల్‌ను గురువారం పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు గొల్లపూడి కోటేశ్వరరావు చౌదరి, ప్రధాన కార్యదర్శి ఎం.తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టీఎల్ కాంతారావు, స్వప్నరాజు, రోటరీ క్లబ్ సభ్యులు పరాంకుశం శ్రీనివామూర్తి, ముప్పూరి చలమయ్య, అంబటి వీరారెడ్డి, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటల్లో పురుగులపై నిఘా

● 17 జిల్లాల నుంచి వచ్చిన అధికారులకు శిక్షణ
● వ్యవసాయ శాఖ రాష్ట్ర స్థాయి అధికారి రామచంద్రం



మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారి రామచంద్రం, డీపీఎం సుభాషిణి ఇతర అధికారులు

ఒంగోలు సబర్బన్: రైతులు పండిస్తున్న వివిధ రకాల పంటలను ఆశిస్తున్న పురుగులపై ప్రత్యేకంగా నిఘా పెట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధికారులకు వ్యవసాయ శాఖ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి రామచంద్రం పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ప్రకాశం భవన్‌లోని సమావేశ మందిరంలో గురువారం రాష్ట్రంలోని 17 జిల్లాల నుంచి వచ్చిన అధికారులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. జిల్లాకు ఇద్దరు చొప్పున ఈ ప్రత్యేక శిక్షణకు హాజరయ్యారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా మూడు రోజుల పాటు ప్రత్యేకంగా ఒంగోలులో శిక్షణ ఇస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డీపీఎం) వి.సుభాషిణి ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక శిక్షణలో భాగంగా మొదటి రోజు గురువారం కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అధికారిగా వచ్చిన రామచంద్రం మాట్లాడుతూ పంటలను ఆశించే పురుగులపై నిఘా ఉంచితేనే పంటలకు నష్టం జరగకుండా రైతులకు మేలు చేయవచ్చన్నారు. ప్రతి బుధవారం ఐదు గ్రామాల్లో ప్రధాన పంటలపై నిఘా పెడతారన్నారు. ప్రతి పంటలో ఆశించే పురుగులు, తెగుళ్ల, నష్టపరిమితికి మించి ఉన్నాయా, లేదా అన్న విషయాన్ని ముందు గమనించాలన్నారు. అదేవిధంగా మిత్ర పురుగులు, శత్రు పురుగులు నిష్పత్తి, వాటి నివారణం చర్యల గురించి విపులీకరించారు. కార్యక్రమంలో డీపీఎం వి.సుభాషిణి జిల్లాలో జరుగుతున్న పరిస్థితిని వివరించారు. రాష్ట్ర కార్యాలయం నుంచి శిక్షకులుగా వచ్చిన ఇర్ఫాన్, రవిచంద్ర, యూనీస్, మహేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి టీవీ, కుర్చీలు బహూకరణ



టీవీ, కుర్చీలు అందజేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు

ఒంగోలు సబర్బన్: నగరంలోని 33వ డివిజన్ ముంగమూరు రోడ్డులోని కొత్తడొంకలో అంగన్‌వాడీ కేంద్రానికి గురువారం టీవీ, కుర్చీలు అందజేశారు. స్థానిక సూర్య శిరి దివ్యాంగుల ట్రస్ట్ ఫౌండర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు మండవ సుబ్బారావు, సెక్రటరీ షేక్ సర్దార్ బాషా, అంగన్‌వాడీ కార్యకర్త ఎం.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అండర్ 14 ఫెన్సింగ్ పోటీలకు నలుగురు ఎంపిక



వై.భూమినర్తన



వి.లేఖన



ఎస్‌కె అదిల్ అహ్మద్ మదిని



కె.జగదీష్ చౌదరి

ఒంగోలు: జాతీయ స్థాయి సబ్‌జూనియర్ అండర్ 14 ఫెన్సింగ్ పోటీలకు నలుగురు చిన్నారులు ఎంపికయ్యారని ప్రకాశం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి.నవీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో వ్యక్తిగత విభాగాలలో సత్తాచాటిన నలుగురు చిన్నారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వై.భూమినర్తన (ఫాయిల్ విభాగం–గోల్డ్ మెడల్), వి.లేఖన (ఈపీ విభాగం–గోల్డ్‌మెడల్), ఎస్‌కె అదిల్ అహ్మద్ మదీని (సిల్వర్ మెడల్–ఫాయిల్ విభాగం), కె.జగదీష్ చౌదరి (సిల్వర్ మెడల్–ఈపీ విభాగం)లు ఈనెల 10 నుంచి 13వ తేదీ వరకు కేరళ రాష్ట్రం ఎర్నాకుళంలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగే 24వ సబ్‌జూనియర్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన క్రీడాకారులను ఫెన్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీ.నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.